మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం
WEDNESDAY
12.2.2025

హైదరాబాద్ HYDERABAD

పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం
Pages: 12+4+8 Pages NIPUNA supplement

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 248 ‖ వెల (Price) రూ.6.50

మాఘ పౌర్ణమి

బుధవారం, సూర్యోదయం: 6-44, సూర్యాస్తమయం: 6-16. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం తిథి: పౌర్ణమి రాత్రి 7-35 వరకు. నక్షత్రం: ఆశ్లేష రాత్రి 7-35 వరకు. వర్జ్యం: ఉదయం 7-54 నుంచి ఉదయం 9-34 వరకు. రాహుకాలం: పగలు 12-30 నుంచి పగలు 1-56 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-07 నుంచి పగలు 12-58 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-55 నుంచి రాత్రి 7-35 వరకు. కుంభ సంక్రమణం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## రోడ్డెక్కిన పత్తి రైతు

పత్తి కొనడం లేదని రైతులు రోడ్డెక్కారు. ఒకేరోజు మూడు జిల్లాల్లో ఆందోళనకు దిగారు. కొనుగోళ్లు జరపకపోవడంతో మంచిర్యాల జిల్లా కిష్టంపేటలో రైతులు రోడ్డుపై బైఠాయించారు. ఆసిఫాబాద్ కలెక్టరేట్ వద్ద ధర్నాకు దిగారు. జగిత్యాల జిల్లా కొత్తపేటలో రాస్తారోకో చేపట్టారు.



## రైతు భరోసా షాక్

*వెబ్‌సైట్లో రైతుల భూములు గాయబ్!*
*వాటికి పంట పెట్టుబడి సాయం బంద్!!*

# లక్షల ఎకరాలు బ్లాక్

రైతుభరోసా వెబ్‌సైట్లో సర్వే నంబర్ల బ్లాక్.. ఉన్న భూమిలోనూ కోత

వరంగల్ జిల్లాలో రెండెకరాలున్న రైతుకు అసలు భూమే లేదట!

సిద్దిపేట జిల్లాలో ఆరెకరాల వ్యక్తికి నాలుగే ఉన్నట్టు చూపిన వైనం

భరోసా జమ కాకపోవడంతో ఆరా తీస్తే అసలు విషయం వెల్లడి

ఆందోళనలో రైతులు.. చేతులెత్తేస్తున్న అగ్రి, రెవెన్యూ అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 11(నమస్తే తెలంగాణ): రైతు భరోసా వెబ్‌సైట్‌లో రైతుల భూములు గల్లంతవుతున్నాయి. పెద్ద సంఖ్యలో రైతుల భూముల వివరాలు వెబ్‌సైట్‌లో కనిపించడం లేదు. కొంతమంది రైతులకు సంబంధించిన మొత్తం భూముల వివరాలు కనిపించకపోగా, మరికొందరి భూముల వివరాలు సగం మాత్రమే కనిపిస్తున్నాయి. రైతు భరోసా పంపిణీకి పలు సర్వే నంబర్లను బ్లాక్ చేయడమే ఇందుకు కారణమని వ్యవసాయ శాఖ అధికారులు చెప్తున్నారు. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా వందల సర్వే నంబర్లను బ్లాక్ చేయగా లక్షల ఎకరాలు గల్లంతైనట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో › 5వ పేజీలో

## రైతుబంధుతో పెరిగిన పంటల ఉత్పత్తి



ఇతర పథకాలేమో గానీ ఇది ఇవ్వాల్సిందే

మదర్ డెయిరీ ఆస్తుల అమ్మకం సరికాదు

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి › 5

## హోంగార్డుల వేతనాలు భరోసాకు మళ్లింపు?

47 కోట్లు మళ్లించినట్టు సమాచారం

11 దాటినా జీతాలివ్వని సర్కార్

చెక్‌బౌన్స్‌లు, సిబిల్‌స్కోర్ ఇక్కట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): హోంగార్డులకు ఇవ్వాల్సిన ఫిబ్రవరి నెల వేతనాన్ని ఆపి, దాదాపు రూ.47 కోట్లు రైతు భరోసాకు మళ్లించినట్టు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. దీంతో హోంగార్డులకు ఫిబ్రవరి వేతనం 11వ తేదీ నాటికి కూడా అందలేదు. సాధారణంగా › 5వ పేజీలో

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 423**

## ఇద్దరు రైతుల ఆత్మహత్య

సాగు కలిసి రాక.. అప్పులు తీర్చేమార్గం లేక

నాగర్‌కర్నూల్, మెదక్ జిల్లాల్లో అన్నదాతల బలవన్మరణం



బుడ్డనోళ్ల రమేశ్



చిన్నయ్య

తాడూరు/చిలిపిచెడ్, ఫిబ్రవరి 11 : సాగు కలిసి రాక.. చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపంతో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలు నాగర్‌కర్నూల్, మెదక్ జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండల కేంద్రానికి చెందిన రైతు సంగిశెట్టి చిన్నయ్య (40) తనకున్న నాలుగున్నర ఎకరాలతోపాటు మరో 4 ఎకరాలు కౌలుకు తీసుకొని పంటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తర్వాత దిగుబడి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. రెండు ఎకరాలు అమ్మి రూ.34 లక్షలతో కొన్ని › 5వ పేజీలో

## ఉరేసుకున్న మరో సిరిసిల్ల నేతన్న

ఉపాధి కరువై ఆత్మహత్య › 5



వృక్షార్చన పోస్టర్‌ను విడుదల చేస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్

## కేసీఆర్ పుట్టిన రోజున వృక్షార్చన

- 17న ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలి
- ఉద్యమ నేతకు మనమిచ్చే బర్త్‌డే కానుక ఇదే
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ › 2

## ప్రజా తిరుగుబాటు తప్పదు

కాంగ్రెస్ 14 నెలల పాలనలో అన్ని వర్గాలకు దగా

ఖమ్మం బీఆర్‌ఎస్ నేతల సమావేశంలో కేటీఆర్ › 2

## ఈవీఎం డాటా తొలగించొద్దు!

ట్యాంపరింగ్ ఆరోపణలొస్తే.. ఇంజినీర్‌తో చెక్ చేయించాల్సిందే

ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు › 7

'డాటా డిలీట్' ఎందుకని ప్రశ్న

## టారిఫ్ వార్ ఎఫెక్ట్ పతనమైన మార్కెట్

ఐదోరోజూ నష్టపోయిన సూచీలు

సెన్సెక్స్ 1,018, నిఫ్టీ 667 పాయింట్ల పతనం › 11

మొత్తంగా 17 లక్షల కోట్లు ఆవిరి


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE · Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 64 | 97 | 173 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 119 | 196 |

Conditions Apply

Issued in the interest of consumers




IIFL FINANCE

కల మీది.
గోల్డ్ లోన్ మాది.

% తక్కువ వడ్డీ రేట్లు*

*నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి

63 9111 9111


# కుప్పకూలిన నిర్మాణరంగం



### 'కూల్చకు సారూ.. నీ కాల్మొక్త!'

'సార్.. మేం గరీబోళ్లం.. ఎన్నో ఏండ్ల నుంచి ఈడనే ఉంటున్నం. మా గుడిసెలను కూల్చకండి.. మీ కాల్మొక్త! ' అంటూ ఓ మహిళ పోలీస్ అధికారి కాళ్లు పట్టుకొని బతిమిలాడింది. జవహర్‌నగర్ కార్పొరేషన్ దేవేందర్‌నగర్‌లో ప్రభుత్వం మంగళవారం గుడిసెలను తొలగించింది. తన గుడిసెను కూల్చొద్దంటూ మోతీబాయి అనే మహిళ పోలీస్ అధికారి కాళ్లపై పడి వేడుకున్నా.. వారు కనికరించలేదు. క్షణాల్లో ఆమె గుడిసెను నేలమట్టం చేశారు. పేదల పట్ల ప్రభుత్వ తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

భారీగా పడిపోయిన క్రయవిక్రయాలు

గణనీయంగా తగ్గిన గృహ అనుమతులు

2022 నుంచి 2023 వరకు భారీ ఎత్తున కొనసాగిన భవన నిర్మాణ పర్మిషన్లు

2024లో ఒక్కసారిగా నేలచూపు

హైదరాబాద్ రియల్టీ కుదేలైన ఫలితం

16 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 36 శాతం తగ్గిన అనుమతులు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఫిబ్రవరి 11(నమస్తే తెలంగాణ): మొన్నటిదాకా కళకళలాడిన హైదరాబాద్ మహా నగర రియల్‌ఎస్టేట్, నిర్మాణ రంగాలు నేల చూపు చూస్తున్నాయి. అమ్మేవారున్నా... కొనేవారు లేక కుదేలవుతున్నాయి. భారీ నిర్మాణ సంస్థలే కాదు, చిన్నపాటి బిల్డర్లు మొదలు లక్షలాదిగా ఉన్న రియల్‌ఎస్టేట్ బ్రోకర్లు ఎవరి స్థాయిలో వాళ్లు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. హైడ్రా, బహిరంగ మార్కెట్లో ఉన్న స్తబ్ధత కారణాలు ఏమైనప్పటికీ సామాన్యులు సొంతింటి కలను వాయిదా వేసుకుంటున్నారు. ఈ వాస్తవం అనేక సర్వేల్లో వెల్లడవుతున్నా ప్రభుత్వం మాత్రం అదేమీ లేదంటూ కొట్టిపారేస్తున్నది. తాజాగా › 8వ పేజీలో



మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లా సిహోరా సమీపంలో ట్రక్కు ఢీకొనడంతో నుజ్జునుజ్జయిన మినీ బస్సు

## కుంభమేళాకు వెళ్లివస్తూ.. ఏడుగురి దుర్మరణం

మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. మినీ బస్సును ఢీకొన్న ట్రక్కు

మృతులంతా హైదరాబాదీలే.. ప్రమాదంలో గాయపడ్డ మరో ఆరుగురు

ఉప్పల్ , ఫిబ్రవరి 11: మహా కుంభమేళా యాత్రలో విషాదం చోటు చేసుకున్నది. పుణ్యస్నానం చేసుకొని తిరిగి వస్తున్న భక్తులను ట్రక్కు రూపంలో మృత్యువు కబళించింది. మధ్యప్రదేశ్‌లో మంగళవారం ఉదయం జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు తెలంగాణ వాసులు మరణించారు. వీరంతా హైదరాబాద్‌లోని నాచారానికి చెందిన వారు. కొందరు బంధువులు, స్నేహితులు కలిసి మినీ బస్సులో ప్రయాగ్‌రాజ్ వెళ్లారు. పుణ్యస్నానం తర్వాత తిరిగి వస్తుండగా మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లాలో వీరి బస్సు ప్రమాదానికి గురైంది. మంగళవారం ఉదయం 8.30 గంటలకు సిహోరా పట్టణానికి సమీపంలో సిమెంట్ లోడ్‌తో ఉన్న ఓ ట్రక్కు రాంగ్ రూట్‌లో వచ్చి మినీ బస్సును ఢీకొట్టింది. ఘటన సమయంలో రెండు వాహనాలు వేగంగా ఉండటంతో మినీ › 8వ పేజీలో

# స్థానికంపై తర్జన భర్జన

కులగణనపై గందరగోళం.. కొలిక్కిరాని రిజర్వేషన్లు

బీసీ డెడికేటెడ్ కమిషన్ సిఫారసులపై అయోమయం

అధ్యయనం తర్వాతే ముందుకెళ్లే యోచనలో సర్కార్

ముంచుకొస్తున్న పరీక్షలు.. ఎన్నికలు మరింత జాప్యం?

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సర్కారు తర్జనభర్జన పడుతున్నది. అటు కులగణనపై గందరగోళం నెలకొన్నది. ఇటు డెడికేషన్ కమిషన్ సిఫారసులపై అయోమయం కనిపిస్తున్నది. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాతే ప్రభుత్వం ముందుకెళ్లాలని నిర్ణయించింది. మరోవైపు ఇంటర్, టెన్త్ పరీక్షలు తరుముకొస్తుండటంతో ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశం ఉన్నది. స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాపై పీటముడి పడింది. డెడికేషన్ కమిషన్ 2011 జనాభా లెక్కలు, కులగణన సర్వేను పరిగణనలోకి తీసుకొని సుప్రీంకోర్టు ట్రిపుల్ టీ మార్గదర్శకాల మేరకు 50 శాతం మించకుండా రిజర్వేషన్లు ఇవ్వాలని సూచించింది. ఆరు విభాగాలుగా విభజించి నివేదించింది. వార్డు, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్ ఇలా ఆయా స్థానాల్లో బీసీల జనాభాను పరిగణలోకి తీసుకొని › 2వ పేజీలో



## 23 శాతమైనా బీసీలకు దక్కేనా?

- సుప్రీం మార్గదర్శకాలకు విరుద్ధంగా సర్వే
- న్యాయసమీక్షకు నిలబడటం ప్రశ్నార్థకమే
- ఎస్సీ, ఎస్టీ మినహా మిగతా వాటన్నింటినీ జనరల్ స్థానాలుగా మార్చే ప్రమాదం
- గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశాలే నిదర్శనం
- అది తెలిసే 'పార్టీ పరంగా కోటా' పాట

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తేతెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వ అసమగ్ర వైఖరి కారణంగా స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలుపై ముప్పు పొంచి ఉన్నది. స్థానిక ఎన్నికల్లో 42% అమలు చేస్తామని తొలి నుంచి బీరాలు పలికిన కాంగ్రెస్ సర్కార్ అసలుకే › 2వ పేజీలో



## బీరు ధరల్లో చీర్స్ లీడర్స్

ఇద్దరు ముఖ్యనేతల కనుసన్నల్లో రేట్ల సవరణ

ఒకే రోజు రెండు రాష్ట్రాల్లో బీర్ల ధరల పెంపు

మద్యం వ్యాపారంలో ఆరితేరిన ఓ ప్రజాప్రతినిధి, మాజీ ఐపీఎస్ ఆధ్వర్యంలో పక్కాగా నడిచిన కథ

బంద్ పేరిట ప్రభుత్వం, బ్రూవరీల దొంగాట › 5

ఊహించనంత ధర పెంచిన రాష్ట్ర సర్కారు

స్ట్రాంగ్ బీరుపై 30.. అల్ట్రాపై 40 చొప్పున పెంపు

3 క్యాటగిరీల్లో 15 శాతం పెంచుతూ ఆదేశాలు

## జేఈఈ మెయిన్‌లో తెలంగాణ సత్తా



సెషన్-1లో బనిబ్రత మజీకి వంద శాతం మార్కులు

దేశవ్యాప్తంగా 14 మందికి వంద పర్సెంటైల్

అత్యధికంగా రాజస్థాన్ నుంచి ఐదుగురు › 7

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కొక్కరు

## 'సీతారామ'పై కేంద్రం మరో కొర్రీ!

డీపీఆర్ తిరస్కరణ.. బరాజ్ అనుమతులు పెండింగ్

డిజైన్‌ను సీడబ్ల్యూసీ మళ్లీ పరిశీలించాలని సూచన

14 నెలల్లో 4 డీపీఆర్‌లు వెనక్కి పంపిన టీఏసీ › 6

అనుమతులకు చొరవ చూపని రాష్ట్ర ప్రభుత్వం